

రోడ్ల నిర్మాణంతోనే రాష్ట్ర అభివృద్ధి

APTEL/2009/29308

స్నేహిత


# ఎక్స్‌ప్రెస్

నిజం దాగదు.. వార్త ఆగదు

తెలుగు దినపత్రిక

12-05-2026
మంగళవారం
హైదరాబాద్
సంపుటి: 17 I సంచిక: 197
పేజీలు: 04 I వెల: 5/-
ఎడిటర్: రాథోడ్ వినోద్ కుమార్


FOLLOW:
https://epaper.expresstelugudaily.com



## విద్య ద్వారానే సమాజంలో
# మార్పు తీసుకురాగలం

### ప్రభుత్వ పాఠశాలలు దేశ భవిష్యత్‌ను నిర్మించే వేదికలుగా మారాలి

### విద్యావ్యవస్థలోనూ తెలంగాణ ప్రాంతం దశాబ్దాలుగా వివక్షకు గురైంది




- వర్సిటీలు నిర్లక్ష్యానికి గురైతే మన విద్యా వ్యవస్థ ప్రమాణాలు పడిపోతాయని గ్రహించాం
- మేం అధికారంలోకి రాగానే 11వేల టీచర్ పోస్టులను భర్తీ చేశాం
- 60 రోజుల్లోనే పరీక్షలు నిర్వహించి నియామకపత్రాలు అందించాం
- విదేశాల్లో విద్యా విధానంపై అధ్యయనం చేయాలని 25 మంది టీచర్లను ఫిన్‌లాండ్‌కు పంపించాం
- ఉత్తమ విద్యా విధానాలను తెలంగాణలో అమలు చేస్తాం
- ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పోషకాహారం పెట్టనున్నాం
- మధ్యాహ్న భోజనంతోపాటు బ్రేక్‌ఫాస్ట్ పథకం పెట్టాలని నిర్ణయించాం
- టెన్ ప్లస్ టూ విధానం లేకపోవడం వల్లే పది తర్వాత డ్రాప్ అవుట్లు పెరుగుతున్నాయి
- కులవివక్షను రూపుమాపేందుకే ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం చేపట్టాం
- విద్యా వారోత్సవాలను ప్రారంభించి మాట్లాడిన సీఎం రేవంత్

2

ప్రజాపాలన ప్రగతి ప్రాణాళికలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి ఎల్బీ స్టేడియం వేదికగా విద్యా వారోత్సవాలను ప్రారంభించారు. మే 17 వరకు వారోత్సవాలు జరగనున్నాయి. బడుల అభివృద్ధి, ఉపాధ్యాయుల సమా వేశాలు విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించే ప్రత్యేక కార్యక్రమాలను ప్రజాపాలన-ప్రగ తి ప్రణాళికలో భాగంగా ఈ వారోత్సవాల ను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో విద్యను నిర్ల క్ష్యం చేశారని అన్నారు. విద్యను నిర్లక్ష్యం చేస్తే రాష్ట్రం వెనుకబడిపోతుందని చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు ఉద్య మాన్ని ఉవ్వెత్తున ఉరికించారని కొనియా డారు. విద్యార్థుల పోరాటం వల్లే స్వరాష్ట్రం సాధ్యమైందని అన్నారు.

## స్టాలిన్ ఇంటికి సీఎం విజయ్

### రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చ

**చెన్నై, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** తమిళనాడు కొత్త సీఎం విజయ్ మాజీ సీఎం ఎంకే స్టాలిన్ తో భేటీ అయ్యారు. టీవీకే చీఫ్ సోమవారం డీఎంకే అధినేత నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. స్టాలిన్ నివాసంలో జరిగిన ఈ భేటీలో మాజీ ఉపముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ కూడా పాల్గొన్నారు. ఈ నేతలు రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు. రాష్ట్ర ఖజానాను గత డీఎంకే ప్రభుత్వం ఖాళీ చేసిందని ఇప్పటికే విజయ్ ఆరోపించారు. దీనికి స్టాలిన్ కూడా బదులిచ్చారు. అప్పులు పరిమితికి లోబడే ఉన్నాయన్నారు. కొవిడ్ లాంటి విపత్తును ఎదుర్కొని, నిధులు ఇవ్వడంలో అడ్డంకులు సృష్టించిన బీజేపీని తట్టుకుని దీటుగా నిలబడ్డామని తెలిపారు. ఈ నేపథ్యంలో వీరిద్దరు సమావేశం కావడం ప్రాధాన్యం సంతరించుకుంది.





## జీవో 38 ప్రకారం ప్రభుత్వ వైద్యుల బదిలీలు

- బదిలీలను పారదర్శకంగా నిర్వహిస్తాం
- ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా హాస్పిటళ్లను తీర్చిదిద్దుతున్నాం
- హాస్పిటళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని జీవో ప్రకారం ట్రాన్స్‌ఫర్లు ఉంటాయి
- జిల్లాల్లోని కాలేజీలు, హాస్పిటళ్లలో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్నవారికి బదిలీల్లో అవకాశం కల్పిస్తాం
- మంత్రి దామోదర్ రాజనర్సింహ

2

## హైదరాబాద్ టు ముంబై.. మెడిసిన్ రవాణాకోసం స్పెషల్ ట్రైన్



- నూతన సాంకేతికతలు, ఆవిష్కరణలతో భారతీయ రైల్వే దూసుకపోతుంది
- మొదటి రెగ్యులర్ 'ఔషధి ఎక్స్‌ప్రెస్' ప్రత్యేక రైలును తెలంగాణకు కేటాయించడం గర్వంగా ఉంది
- మందులను వాటి నాణ్యత తగ్గకుండా సరఫరా చేయాలనేది మోడీ సర్కారు సంకల్పం
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

2

## బీఆర్ఎస్‌లో నయా జోష్

- నేడు అధినేత కేసీఆర్ కీలక సమావేశం
- పార్టీ సంస్థాగత నిర్మాణం, సభ్యత్వంపై నిర్ణయం
- పార్టీ ఇన్‌చార్జీలను సైతం నియమించనున్న కేసీఆర్
- పార్టీ బలోపేతంపైనే సీరియస్ డిస్కషన్



2

## 3.50 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా బఫర్ స్టాక్ ఉంచుకోవాలి

- రామగుండం నుండి రాష్ట్రానికి కనీసం 90 శాతం సరఫరా చేయాలి
- రైతులకు నానో యూరియాపై కంపెనీలు కూడా అవగాహన కల్పించాలి
- ఎమ్మార్పి కంటే ఎక్కువ ధరకు ఎరువుల అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు



2





# మహా గణపతి పూజతో ప్రారంభమైన ఉరాడమ్మ జాతర ఉత్సవాలు

## సతిసమెతంగా మహాయాజ్ఞ పూజలో పాల్గొన్న సర్పంచ్ దేశెట్టి పాటిల్ దంపతులు

**జహిరాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** శ్రీ ఊరడమ్మ వార్షిక జాతర మహోత్సవ సందర్భంగా తేదీ 1005 2026 నుండి 12052026 వరకు మొదటి రోజు ఉదయం గోపూజ, అగ్రోదకం,అఖండ దీపారాధన మహాగణపతి పూజ పుణ్యాహవాచనం,మరియు గణపతి హోమము,మంటపదేవత హోమం, విశేష హోమములు మొదటి రోజు పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.. రెండవ రోజు ఉదయం లక్ష్మీ గణపతి హోమం శ్రీ మహా మృత్యుంజయ హోమము, మరియు శ్రీ సూక్తహవనములు జరిగాయి. నేడు అనగా 12.05.2026 మంగళవారం మూడవ రోజు కార్యక్రమాలు అమ్మవారికి పంచామృత సుగంధ సుగంధ ద్రవ్యాలతో అభిషేకం మరియు గణపతి హోమము సకల దేవతా హోమము విశేషంగా రుద్ర మహా చండీహోమము పూర్ణాహుతి తీర్థ మహా ప్రసాదములు మహదాశీర్వచనం భక్తిశ్రద్ధలతో గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజల తో పాటు చుట్టూ పక్క గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయము చేయగలరు. వైదిక పూజా కార్యక్రమములు శ్రీ నరేష్ స్వామి, శ్రీ శశిధర స్వామి వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. మహా యజ్ఞ పూజలో గుంజెటి గ్రామ సర్పంచ్ బొమ్మ దేశెట్టి పాటిల్ దంపతులు సతి సామెతంగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసి ఉరాడమ్మా తల్లి ఆశీస్సులతో గుంజెటి గ్రామ అభివృద్ధి చెందడంతో పాటు సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులందరు పడి పంటలతో కళకళలాడాలని ఆకాంక్షించారు.

# రాంనగర్ టు శేఖపూర్ రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలి





- పాడైన రోడ్డుతో నిత్యం నరకంగా మారుతున్నా ప్రయాణంతో జంకుతున్న ప్రయాణికులు
- రోడ్డు పనులు త్వరగా ప్రారంభించాలని శేఖపూర్ ఏంఐఏం అధ్యక్షులు మజీద్ పటేల్

**జహీరాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** జహీరాబాద్ మండలంలోని రాంనగర్ నుంచి వయా శేఖపూర్ గ్రామం మీదుగా వెళ్లే మల్చేల్మ ప్రధాన రోడ్డు గుంతల మాయం అయ్యి తరచూ ప్రమాదలకు కారణం అవుతున్నందున వెంటనే ప్రభుత్వం స్పందించి గుంతలమాయం అయినా రోడ్డు పనులను ప్రారంభించి రోడ్డు నిర్మాణం పనులను పూర్తి చెయ్యాలని లేనియెడల మజ్లిస్ పార్టీ తరపు నుంచి రహదరిని పెద్దఎత్తున దిగ్బందిస్తామని శేఖపూర్ గ్రామ మజ్లిస్ పార్టీ అధ్యక్షులు మజీద్ పటేల్ అన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ..గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో మంజూరు అయినా పనులు ఇప్పటివరకు ప్రారంబానికి నోచుకోకుండా భారీ వర్షాల వల్ల రోడ్డుపై భారీ గుంతలు పడి నిత్యం వాహనదారులు ప్రమాదానికి గురవుతున్నారని,దాని వల్ల ఎంతో మందికి గాయాలు అయితున్నయని, మంజురు అయినా రోడ్డు పనులను ప్రారంభించడంలో అర్.అండ్.బి శాఖ అధికారుల నిర్లక్ష్యం కూడా ఉందని ఇదే విషయమై జిల్లా ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామని అధ్యక్షుడు మజీద్ పటేల్ అన్నారు.



## కాంగ్రెస్ సీనియర్ నేత నగ్నాథ్
# మాస్టర్‌కు ఘన నివాళి

### భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్

**నారాయణఖేడ్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కంగ్టి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ సర్పంచ్, పార్టీ వీరవిధేయుడు నగ్నాథ్ మాస్టర్ అనారోగ్యంతో బాధపడుతూ.. సోమవారం తుదిశ్వాస విడిచారు. ఆయన మృతితో మండలంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.విషయాన్ని తెలుసుకున్న జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కర్,ఖేడ్ మున్సిపల్ చైర్మన్ నాగేష్ షేట్కర్ అక్కడికి చేరుకొని నగ్నాథ్ మాస్టర్ భౌతిక దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ మాట్లాడుతూ.. నగ్నాథ్ మాస్టర్ కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సంవత్సరాలుగా సేవలందించిన నిబద్ధత కలిగిన నాయకుడని కొనియాడారు.ఆయన మరణం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు.అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ,వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేసారం గ్రామంలో జనగణన ప్రక్రియ ప్రారంభం



## ప్రజలందరూ సహకరించాలని సర్పంచ్ గుజ్జరి కిష్టయ్య పిలుపు

**మోమిన్ పేట్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** మోమిన్ పేట్ మండలంలోని కేసారం గ్రామంలో నిన్నటి నుండి జనగణన ప్రక్రియ అధికారికంగా ప్రారంభమైనట్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి మసీయోద్దిన్ తెలిపారు. గ్రామంలోని ప్రతి కుటుంబం సరైన వివరాలను అందిస్తూ జనగణన కార్యక్రమానికి పూర్తి సహకారం అందించాలని ఆయన ప్రజలను కోరారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..జనగణన ద్వారా ప్రభుత్వానికి గ్రామంలోని జనాభా, కుటుంబాల పరిస్థితులు, విద్య,ఉపాధి తదితర అంశాలపై పూర్తి సమాచారం అందుతుందని తెలిపారు.ఈ సమాచారం ఆధారంగానే ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత సమర్థవంతంగా చేరే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.అలాగే ప్రజలు జనగణన ప్రక్రియను సద్వినియోగం చేసుకుని తమ పూర్తి వివరాలను నిజాయితీగా నమోదు చేయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మసీయోద్దిన్,సూపర్వైజర్ అరవింద్, ఎన్యూమరేటర్లు మేఘమాల, పరమేశ్వర్,మల్లమాంబ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మా కుటుంబాన్ని నాశనం చేసింది

### ప్రజావాణిలో మహిళ కన్నీటి వినతి


**నారాయణఖేడ్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** "మద్యం మా కుటుంబాన్ని నాశనం చేసింది... బెల్టు షాపులు తొలగించి మా పిల్లల భవిష్యత్తును కాపాడండి" అంటూ ఖేడ్ మండలం సంజీవన్‌రావుపేట్‌కు చెందిన రూప అనే మహిళ ప్రజావాణిలో అధికారుల ముందు కన్నీటి పర్యంతమైంది. సోమవారం నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి తన ఇద్దరు చిన్నారులతో కలిసి హాజరై సబ్ కలెక్టర్ ఉమాహారతికి వినతి పత్రం అందజేసింది.తన భర్త రోజూ మద్యం సేవించి ఇంటికి వచ్చి తనను, పిల్లలను వేధిస్తున్నాడని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. భయంతో రాత్రి వేళల్లో ఇతరుల ఇళ్లలో తలదాచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపింది. ఇంట్లో ఉన్న సరుకులు, రేషన్ బియ్యం కూడా అమ్ముకుని మద్యం తాగుతున్నాడని వాపోయింది.గ్రామంలోని అక్రమ బెల్టు దుకాణాల వల్లే తన భర్త మద్యానికి బానిసయ్యాడని, దాని ప్రభావం పిల్లల చదువులపై తీవ్రంగా పడుతోందని పేర్కొంది. బెల్టు షాపులు లేకముందు తన భర్త కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని బాగానే చూసుకునేవాడని తెలిపింది. చిన్నపిల్లలను పంపించినా మద్యం విక్రయిస్తున్నారని ఆరోపిస్తూ వెంటనే బెల్టు షాపులను తొలగించాలని అధికారులను కోరింది.ఇదిలా ఉండగా ప్రజావాణిలో వివిధ శాఖలకు సంబంధించిన మొత్తం 27 వినతులు అందినట్లు అధికారులు తెలిపారు. ప్రజల సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని సబ్ కలెక్టర్ ఉమాహారతి పేర్కొన్నారు.కార్యక్రమంలో వివిధ శాఖల డివిజన్,మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# బ్రిడ్జి వద్ద కారు ప్రమాదం!

### ఒకరికి తీవ్ర గాయాలు

**అల్లాదుర్గం,స్నేహిత ఎక్స్ ప్రెస్:** అల్లాదుర్గం బ్రిడ్జి సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు.కారు అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న సిగ్నల్ స్తంభాన్ని ఢీకొట్టింది.ఈ ఘటనలో కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం పెద్ద ఎకలారం గ్రామానికి చెందిన అశోక్కు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు బాధితుడిని చికిత్స నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



స్నేహిత ఎక్స్‌ప్రెస్

12-05-2026
మంగళవారం
హైదరాబాద్
expresstelugudaily.com





Printed, Published, Edited & Owned by **Rathod Vinod Kumar**, Printed At Falcon Printing Press, **SNEHITHA PUBLICATIONS** #1-2-201,Shop No 2, Khan Street, Zaheerabad Town,Sangareddy Dist: Pin :502220, State :Telangana, Published at SNEHITHA PUBLICATIONS #1-2-201,Shop No 2, Khan Street, Zaheerabad, 502220, Dist: Sangareddy, T.S., Editor: **Rathod Vinod kumar**, RNI. No. APTEL/2009/29308, Cell: 9550021491,8341021491Mail :expresstelugudaily@gmail.com